చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన భద్రత

• ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, అక్టోబర్ 25: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అంతరాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పా ట్లు చేశామని ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్ర సరిహద్దు రాష్ట్రాల డీజీపీలు, ఎస్పీలతో శుక్రవారం ఆ రాష్ట్ర డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికలు సజావుగా జరపడానికి సరిహద్దు రాష్ట్రాల అధికారులు సహాయ, సహకారాలు అం దించాలని కోరారు. ఈ వీసీకి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం నుంచి ఎస్పీ హాజరై మాట్లాడారు. జిల్లాలో అధిక భాగం మహారాష్ట్ర సరిహద్దు కలిగి ఉందన్నారు. జిల్లాలో నాలుగు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, అక్రమంగా నగదు, మద్యం రవాణా జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. సరిహద్దు ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిరంతరం కూంబింగ్ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ శ్రీనివాస్ రావు తెలిపారు.

భార్యాభర్తలపై కేసు

మంచిర్యాలఅర్బన్, అక్టోబర్25: జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన భార్యాభర్తలు ఎండీ ఇలియాస్, రైసబాను పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఎస్ తెలిపిన వివరాల ప్రకారం.. దంపతులిద్దరికి కొంతకాలంగా కుటుంబ కలహాలతో గొడవలు జరుగుతున్నాయి. రైసబాను భర్త ఇలియాస్‌ను ఈ నెల 14న రాడ్‌తో కొట్టి గాయపరిచింది. ఇలియాస్ ఫిర్యాదు మేరకు రైసబానుపై కేసు నమోదైంది. ఈ నెల 18న ఇలియాస్ తన భార్య రైసబానును సుత్తెతో కొట్టి గాయపర్చాడు. తీవ్ర గాయం కావడంతో ప్రభుత్వ దవాఖాన వైద్యులు మెరుగైన వైద్యం నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. రైసాబాను ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇలియాస్ పై కేసు నమోదైంది. ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న కేసులో ఇద్దరిపై కేసులు నమెదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కేజీబీవీలో హెల్త్ క్యాంప్

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 25: సీసీసీ నస్పూర్‌లోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో శుక్రవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఆయూష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వివిధ రకాల పరీక్షలు చేసి, అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. ఇక్కడ ప్రత్యేకాధికారి మౌనిక, ఫార్మసిస్ట్ పుష్పాంజలి, ఎస్సీఎస్ కిషన్ ఉన్నారు.

వీధికుక్కల పట్టివేత

శ్రీరాంపూర్, అక్టోబర్ 25: నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ఆర్కే-8 కాలనీలో కౌన్సిలర్ పూదరి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక సిబ్బంది 30వీధి కుక్కలను పట్టుకుని ప్రత్యేక వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలించారు. ప్రజల ఫిర్యాదు మేరకు వీధి కుక్కలను అటవీ ప్రాంతంలో వదిలినట్లు కౌన్సిలర్ కుమార్ తెలిపారు.

విజయవంతం చేయాలి

మందమర్రి, అక్టోబర్ 25: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న జన్నారంలో నిర్వహించ తలపెట్టిన మాదిగల ధర్మయుద్ధ సదస్సుకు మాదిగ ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతంచేయాలని ఎమ్మార్పీస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇక్కడ మండల ఇన్‌చార్జి జీడి సారంగం, మండలాధ్యక్షుడు ఆసంపల్లి శివకుమార్, పట్టణ ఇన్‌చార్జి చిలుముల రాజ్‌కుమార్, గౌరవాధ్యక్షుడు రాచర్ల నరేశ్, అయిందాల సది, ఎంఎస్ఎఫ్ నాయకులు రాజ్‌కుమార్, రాజ్‌కుమార్, కుమార్, రాజేందర్, వంశీ, తిరుపతి ఉన్నారు.

పురుగుల మందు తాగి ఆత్మహత్య

రెబ్బెన, అక్టోబర్25: మండల కేంద్రానికి చెందిన రాంటెంకి వెంకటేశ్(48) ఫర్టిలైజర్ షాపులో పని చేసేవాడు. మంచిర్యాలకు చెందిన సమీప బంధువుతో ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయం తెలియడంతో కుటుంబీకులు పంచాయతీ పెట్టారు. అయినప్పటికీ సదరు మహిళ తరుచుగా ఫోన్ చేయడంతో మాట్లాడగా, ఆమె తమ్ముడు, భర్త వెంకటేశ్‌ను బెదిరించారు. ఈనెల 10న మంచిర్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు వెంకటేశ్‌కు కౌన్సెలింగ్ ఇచ్చారు. దీతో మనస్తాపం చెందిన వెంకటేశ్ ఈ నెల 24న పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ నుంచి వరంగల్‌కు తరలిస్తుండగా శుక్రవారం మార్గమధ్యంలో మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

వివాహిత బలవన్మరణం

భీమారం, అక్టోబర్ 25: మండల కేంద్రానికి చెందిన మచ్చ విజయలక్ష్మి(31) కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నది. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది గురువారం ఇంటి వద్ద ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఓ దవాఖానకు తీసుకెళ్లగా, అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందింది. విజయలక్ష్మి సోదరుడు రాజబాపు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్వేత తెలిపారు.

‘పశుగణన’ పకడ్బందీగా నిర్వహించాలి

• కలెక్టర్ కుమార్‌దీపక్
• కలెక్టరేట్‌లో పోస్టర్ల ఆవిష్కరణ

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్: వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ దాసరి వేణు

నస్పూర్, అక్టోబర్ 25: 21వ అఖిల భారత పశుగణన-తెలంగాణ కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్‌దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా పశు వైద్యాధికారి ఈర్ల శంకర్‌తో కలిసి పశుగణన కార్యక్రమం పోస్టర్లను విడుదల చేశారు. పశుగణన సర్వే జిల్లాలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు కొనసాగుతుందని తెలిపారు. పశుగణన కోసం 127మంది ఎన్యుమరేటర్లను నియమించి, శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

పశుగణన సర్వే పకడ్బందీగా చేపట్టాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, అక్టోబర్ 25: జిల్లాలో పశుగణన సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్‌లో జిల్లా పశు వైద్యాధికారి సురేశ్‌కుమార్, అధికారులతో కలిసి 21వ అఖిల భారత పశుగణన-తెలంగాణ కార్యక్రమ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. పశుగణన-తెలంగాణ సర్వే కార్యక్రమం వచ్చే ఏడాది ఫిబ్రవరి 28వరకు కొనసాగుతుందన్నారు. ఇం టింటికీ వెళ్లి పశువుల వివరాలు సేకరించి ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఇక్కడ నోడల్ అధికారి డా విజయ్, వైద్యాధికారులు, తదితరులు ఉన్నారు.

అడ్మిషన్లు ప్రారంభం

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 25: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో పారా మెడికల్ కోర్సులైన డీఎంఎస్‌టీ, డీఎంఎల్‌టీకి నూతనంగా అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ దావుద్ సులేమాన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 30లోగా ప్రభుత్వ వైద్య కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం వెబ్‌సైట్‌లో (www.tgpmb.telangana.gov.in) సంప్రదించాలని సూచించారు.

పత్తికి ₹12వేల మద్దతు ధర కల్పించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, అక్టోబర్ 25: సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లు జరిపి ₹12వేల మద్దతు ధర కల్పించాలని బీసీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రుప్‌నార్ రమేశ్ మాట్లాడుతూ, జిల్లాల్లో పత్తి ప్రధాన పంటగా ఎక్కువ శాతం రైతులు పండిస్తున్నారని తెలిపారు. ఈసారి పెట్టుబడి ఎక్కువైందని, పెరిగిన ఖర్చులకు అనుగుణంగా ధర కల్పించాలన్నారు. ఇక్కడ జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం, బాలేశ్, ప్రధాన కార్యదర్శి గాజుల జక్కన, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి ఉన్నారు.

సీసీఐకి విక్రయించి 'మద్దతు' పొందాలి

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 25: సీసీఐ కేంద్రాల్లోనే రైతులు పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా మార్కెటింగ్ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. నవంబర్ మొదటి వారంలో జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభించే అవకాశం ఉందన్నారు. దళారీలకు విక్రయించి మోసపోవద్దని, కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలన్నారు.

ఆర్థిక సాయం

మందమర్రి, అక్టోబర్ 25: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కనకదుర్గ కాలనీకి చెందిన హర్షవర్ధన్ ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబానికి ఆత్మీయ చారిటబుల్‌ట్రస్ట్ సభ్యులు శుక్రవారం ₹18వేలు అందజేశారు. ఇక్కడ ట్రస్టు అధ్యక్షుడు కాయం తిరుపతి, సభ్యులు తూముల సురేశ్, మహేందర్, సంపత్ సతీశ్, సుభాశ్, తిరుతి, శ్రీనివాస్ ఉన్నారు.

బెల్లంపల్లి: రక్తదానం చేస్తున్న ఏసీపీ రవికుమార్, తాండూర్ సీఐ కుమారస్వామి

ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలి

బెల్లంపల్లి, అక్టోబర్ 25: ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని పద్మశాలీ భవన్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ఇక్కడ సీఐలు అజ్జలుద్దీన్, దేవయ్య, కుమారస్వామి, సబ్ డివిజన్‌లోని ఎస్ఐలు, మోటివేటర్ అభినవ సంతోష్‌కుమార్, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, సురభి శరత్‌కుమార్, సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్‌కుమార్ ఉన్నారు.

మందమర్రి: రక్తదాతలతో మందమర్రి సీఐ శశీధర్‌రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్

రక్తదానం ప్రాణదానంతో సమానం

మందమర్రి, అక్టోబర్ 25: రక్త దానం చేయడమంటే మరొకరికి ప్రాణదానం చేసినట్లేనని మందమర్రి సీఐ శశీధర్‌రెడ్డి పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలీ భవన్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో పట్టణ యువకులు, ఆటో డ్రైవర్లతో కలిసి రక్తదానం చేశారు. అనంతరం రక్తదాతలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఇక్కడ ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

భారీ వాహనాలను రావన్విద్దు

కాగజ్‌నగర్, అక్టోబర్ 25: జేకే పేపర్ మిల్లుకు ముడిసరుకు తీసుకొచ్చే భారీ వాహనాలు పట్టణ ప్రధాన రోడ్డు గుండా రానివ్వద్దని లారీ ఓనర్స్, డ్రైవర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, మున్సిపల్ మాజీ చైర్మన్ దస్తగీర్, ఎంఐఎం పట్టణాధ్యక్షుడు ముబీన్, కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. భారీ వాహనాలతో ఇబ్బంది పడుతున్నామని శుక్రవారం పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న కాగజ్‌నగర్ డీఎస్పీ రాము నుజం ఘటన స్థలానికి చేరుకొని నిరసనను విరమింపచేశారు. అనంతరం వారు మున్సిపల్ కమిషనర్ అంజయ్యకు వినతిపత్రం అందించారు.

జూనియర లెక్చరర్ మృతి

కోటపల్లి, అక్టోబర్ 21: రొయ్యలపల్లికి చెందిన రావుల రాజమల్లు(47) మందమర్రి జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వరిస్తున్నాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం మృతిచెందడంతో రొయ్యలపల్లిలో విషాదం నెలకొన్నది.

బెటాలియన్‌లో 'ఓపెన్ హౌస్'

హాజీపూర్, అక్టోబర్ 25: పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గుడిపేటలోని 13వ పోలీస్ బెటాలియన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయుధాల పనితీరు, పోలీసుల సేవలపై కమాండెంట్ వెంకట్రాములు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇక్కడ కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు, ఉపాధ్యాయులు, అస్టిటెంట్ కమాండెంట్ కాళిదాస్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు ఉన్నారు.

మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లకు కౌన్సెలింగ్

కాసిపేట, అక్టోబర్ 25: కాసిపేట-1 గనిలో మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లకు సర్వేస్‌లో గల వివిధ 16డెసిగ్నేషన్‌లో ఉద్యోగాల కోసం ఎస్‌హోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్, డీజీఎం ఐఈడీ రాజన్న, డాక్టర్ ఎం జయవాణి ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇక్క డ కేకే గ్రూప్ ఏజెంట్ వీ రామదాసు, కాసిపేట గని మేనేజర్ భూ శంకరయ్య, సంక్షేమాధికారి మీర్జా గౌస్ జీషా, తదితరులు ఉన్నారు

అధికారులతో మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్

ప్రమాదాల నివారణకు చర్యలు: సీపీ శ్రీనివాస్

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 25: రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండం కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం రామగుండం కమిషనరేట్‌లో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, రవాణా, నేషనల్ హైవే అధికారులతో కమిషనరేట్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడు తూ, ప్రమాదాల నివారణకు అన్నిశాఖల అధికారులు పటిష్టమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రమాదాల స్పాట్లను గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఫుట్‌బాల్ ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక పోటీలు

మందమర్రి, ఈక్టోబర్ 25: రామకృష్ణాపూర్ పట్టణంలోని కాగూర్ స్టేడియంలో కళాశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-19 ఉమ్మడి జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీలను శుక్రవారం నిర్వహించారు. ప్రతిభను చూపిన క్రీడాకారులతో ఉమ్మడి జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బాబురావు తెలిపారు. ఇక్కడ ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, పీడీ రాజయ్య, కోచ్ రవికుమార్, పీఈటీ సురేందర్, రాజేశం, తదితరులు ఉన్నారు.

27న ఉషా జిల్లా స్థాయి..

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 25: ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 27న సీసీసీ నస్పూర్‌లో ఉషా జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు క్రీడల ప్రధాన కార్యదర్శి ఫణిరాజా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీసీసీ నస్పూర్‌లోని ఆదిత్య పాఠశాలలో నిర్వహించే అండర్-17 ఎంపిక పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నాలన్నారు. వివరాలకు కోచ్ శివమహేశ్‌ను సంప్రదించాలని సూచించారు.

జిల్లాస్థాయి చెకుముఖి పోటీల పోస్టర్ల విడుదల

నస్పూర్, అక్టోబర్ 25: మంచిర్యాలలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక చెకుముఖి సైన్స్ సంబురాలు-2024 పోస్టర్లను డీఈవో యాదయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండల స్థాయిలో 21న, జిల్లా స్థాయిలో నవంబర్ 28న, రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 14, 15, 16తేదీల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాల కోసం జన విజ్ఞాన వేదిక బాధ్యుడు ఎడ్ల కిష్టయ్యను (9705224515) సంప్రదించాలన్నారు. ఇక్కడ జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, జేవీవీ బాధ్యుడు కిష్టయ్య, గౌర వాధ్యక్షుడు దేవయ్య, హెచ్ఎం పద్మజ, ఉపాధ్యాయులు ఉన్నారు.

28న బహిరంగ విచారణ

నస్పూర్,అక్టోబరు 25: స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల విషయంలో అభ్యర్థనలు, సలహాలు స్వీకరించేందుకు ఈ నెల 28న ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో బహిరంగ విచారణ నిర్వహించనున్నట్లు కలెక్టర్ కుమార్ ఒక ప్రకటనటనలో తెలిపారు. ఇందు కోసం కుల సంఘ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరుకావాలని సూచించారు.

కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలి

శ్రీరాంపూర్, అక్టోబర్ 25: సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఆర్కే-7 గనిపై బ్రాంచ్ అధ్యక్షుడు దొడ్డిపట్ల రవీందర్ అధ్యక్షతన సమావేశమయ్యారు. ఇప్పటికైనా వేతనాలు పెంచకుంటే ఆందోళనలు చేపడుతామన్నారు. ఇక్కడ భరత్, శ్రీనివాస్, రవీందర్, నర్సింగం, అధిత్య, దిలీప్, వెంకటేశ్, రాజు ఉన్నారు.

జైపూర్ పీఏసీఎస్‌లో తనిఖీలు

జైపూర్, అక్టోబర్25: జైపూర్ ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రర్, పీఏసీఎస్ చెన్నూర్ ఫీల్డ్ అధికారి రవికిశోర్ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. వైస్ చైర్మన్ సంతోషం శేఖర్ ఫిర్యాదు మేరకు తనిఖీలు చేపట్టామని, విచారణ చేపట్టి జిల్లా అధికారులకు నివేదిక అందిస్తామని ఫీల్డ్ అధికారి తెలిపారు. చైర్మన్ తిరుపతి మాట్లాడుతూ, తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, బీఆర్ఎస్‌లో కొనసాగుతున్ననే కక్షతో ఆరోపణలు చేస్తున్నట్లు తెలిపారు. సభ్యుల తీర్మానం ప్రకారమే పనులు చేపట్టామన్నారు.

ఏనుగుల కదలికలపై అప్రమత్తం చేయాలి

పెంచికల్ పేట్, అక్టోబర్25: మహారాష్ట్రలోని గడిచిరెల్లిలో ఏనుగులు కదలికల నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజలను సైతం అప్రమత్తం చేయాలని తహసీల్దార్ వెంకటేశ్వరరావు అధికారులకు సూచించారు. శుక్రవారం తహసీల్ కార్యాలయంలో మండలాధికారులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో డప్పు చాటింపు చేయిస్తున్నామని ఎంపీడీవో ఆల్బర్ట్, ఎఫ్ఆర్వో అనిల్‌కుమార్ తెలిపారు. ఇక్కడ ఎస్ఐ కొమురయ్య, ఆర్ఐ సురేశ్ ఉన్నారు.

హరిత మేనేజర్‌కు అవార్డు

జన్నారం(దండేపల్లి), అక్టోబర్ 24: రాష్ట్ర టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల్లో భాగంగా జన్నారం హరిత రిసార్ట్స్ మేనేజర్ వీరేంద్రకుమార్ ఎక్సలెంట్ అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గానూ హరిత రిసార్ట్స్ హెడ్ ఆఫీస్‌లో రాష్ట్ర టూరిజం శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ ప్రకాశ్‌రెడ్డి అవార్డుతోపాటు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

₹40వేల మద్యం పట్టివేత

కోటపెల్లి, అక్టోబర్25: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని లక్ష్మీబాలాజీ వైన్స్ నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని టాస్క్‌ఫోర్స్ సీఐ రాజ్‌కుమార్, ఎస్ఐ లచ్చన్న, కోటపెల్లి ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. సిర్సా గ్రామానికి పెండ్యాల కిరణ్ మహారాష్ట్ర సరిహద్దులకు అక్రమంగా మద్యం తీసుకెళ్తున్నట్లు సమాచారం రావడంతో శుక్రవారం మాటువేసి కారులో తరలిస్తున్న ₹40వేల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మద్యంతో పాటు కారును సీజ్ చేసి కోటపెల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

తాండూర్, అక్టోబర్ 25: పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఈ నెల 28నుంచి జరుగబోయే ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-17 బాలబాలికల వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీలకు అచ్చలాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎం అమూల్య ఎంపికైనట్లు పీడీ సాంబమూర్తి తెలిపారు. విద్యార్థినిని హెచ్ఎం ఉమాదేవి, జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఫణిరాజా, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిలుకమ్మ అభినందించారు.

దండేపల్లి, అక్టోబర్25: రెబ్బెన్‌పెల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం బ్లెస్సీ ఈ నెల 28 నుంచి పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరుగబోయే ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-17బాలికల వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైంది. విద్యార్థిని హెచ్ఎం మంత్రి రాజు, పీడీ గాజుల శ్రీనివాస్ ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఫణిరాజా ఉన్నారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, అక్టోబర్ 25: జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థి చిన్నవేణి మల్లికార్జున్ ఫుట్‌బాల్ అండర్-19 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ దుర్గం మహేశ్వర్ తెలిపారు. శుక్రవారం వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతి, మహేశ్, రాకేశ్‌తో కలిసి విద్యార్థిని అభినందించారు.

కన్నెపల్లి, అక్టోబర్ 25: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు చెందిన సాగరిక అండర్-17 వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని హెచ్ఎం రమేశ్ శుక్రవారం తెలిపారు. విద్యార్థిని సాగరిక, పీఈటీ వహీదాను ఉపాధ్యాయులు అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE IN NAME

I **Musku shobha** mother of 15435044 w HAV/NA Musku Karthik Reddy S/o Musku Linga reddy ,R/o Sunkidi Tehsil ,Talamadugu, Dist-Adilabad, Telangana state.That in army record of my son my name has been wrongly entered musku Shoba Reddy. but my correct name is **MUSKU SHOBHA** Now i am going to correction of my Name in my son's army records as **MUSKU SHOBA REDDY** instead **MUSKU SHOBHA** objection if any may be conveyed to concerned authority with in 15 days from the date of publication of this notice.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

బీఆర్ఎస్ సీనియర్ నేతకు పితృవియోగం

మందమర్రి, అక్టోబర్ 25: బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు డాక్టర్ రాజారమేశ్ తండ్రి గొడిసెల రాయలింగు గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కరీంనగర్ తీగలగుట్టపల్లి గ్రీన్‌హోమ్స్‌లో రాజారమేశ్ ఇంటికెళ్లి రాయలింగు మృతదేహం వద్ద నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాయలింగు అంత్యక్రియల్లో నియోజకవర్గానికి పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ అధికారిక అభ్యర్థిని గెలిపించాలి

ఓటరు నమోదు పత్రాలతో సంఘం సభ్యులు

దండేపల్లి, అక్టోబర్ 25: మెదక్, ఆదిలాబాద్, నిజమాబాద్, కరీంనగర్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీగా వంగ మహేందర్‌రెడ్డిని గెలిపించాలని సంఘ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శ